PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER PESOPHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 224

మదరాసు శుక్రవారం 18-11-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

* ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదవండి!

కె. వోర్ గారి ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

రాష్ట్ర మంత్రిమండలిపై శాసనసభలో అవిశ్వాస తీర్మానం

ఇంటర్నేషనల్ గ్రామ్ ఇన్‌స్టిట్యూట్ సర్వసభ సమావేశం విజ్ఞాన భవనంలో జరిగింది. రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆసమావేశాన్ని ప్రారంభించారు.

19వ తేదీన రాజీనామాలు

ప్రతిపక్ష శాసనసభ్యుల నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 16: రాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు శాసనసభలో రాష్ట్ర మంత్రి వర్గంపై ప్రతిపాదించబడ్డ అవిశ్వాస తీర్మానముపై చర్చలు ముగిశాక మంగళవారం 19వ తేదీన తమ "రాజీనామాలను సభాపతికి అందజేస్తారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

మంత్రి వర్గానికి రాజీనామా యివ్వడానికి తమ అధ్యక్షత వర్గానికి ప్రాతినిధ్యం గల కేంద్ర పార్లమెంటరీ బోర్డు మంగళవారం 19వ తేదీన సమావేశమవుతోందని, ఆసమావేశంలో ఇది పరిశీలించి వారినిర్ణయం వెలువరిస్తారని అశిస్తున్నారు.

ఈలోగా శ్రీ బెజ్వాడ విశ్వనాథం 16వ తేదీన తమ రాజీనామాను అందజేయక పోవడానికి కారణాలను వివరిస్తూ ఈ దిగువ ప్రకటన చేశారు. "కొంత కాలంక్రిందట నేను చెప్పిన ప్రకారం శాసన సభ సభ్యత్వ పదవికి 16వ తేదీన ఎందుకు రాజీనామా ఇవ్వలేక పోయింది. ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవలసిన బాధ్యత నాపైన వుంది. ప్రతిపక్ష సభ్యులందరూ ఒకే సారి రాజీనామా ఇవ్వాలని ప్రతిపక్షాల నాయకులు కోరినందువలన. ఒక్కపార్టీ తరుపు కేంద్ర పార్లమెంటరీ బోర్డునుండి అనుమతి కోసం వేచివుండవలసి వచ్చినందువలన రాజీనామాను 19వ తేదీవరకు నిలిపి వుంచవలసి వచ్చింది. ఆరోజు అందరుమిత్రులకిని రాజీనామాలు ఇస్తాం. ఈ మూడురోజుల ఆలస్యమునకు ప్రజలు అపార్థంచేసుకోరని భావిస్తున్నాను."

హైదరాబాద్, నవంబర్ 16: ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల మండలి అధ్యక్షుడు పదవికి శ్రీ ఎ. భగవంతరావు రాజీనామా యిచ్చారు. వారి రాజీనామాను మంగళవారం 15 నుండి ఆమోదించినట్లు బులెటిన్ ప్రకటన తెలుపుతోంది.

శాంతి భద్రతల పరిస్థితిపై ముఖ్యమంత్రులతో ప్రధాని ఇష్టాగోష్ఠి సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 17: దేశంలో శాంతిభద్రతల పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ముఖ్యమంత్రులతో యిష్టాగోష్ఠి సమాలోచనలు జరిపారు.

ఈ చర్చలకు దేశీయాంగ శాఖమంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా హాజరైనారు.

ప్రధాని, దేశీయాంగమంత్రి యిద్దరూకూడా దేశంలో శాంతి భద్రతలను పరిరక్షించ వలసిన ఆవశ్యకతను గురించి ముఖ్యమంత్రులకు గట్టిగా వివరించినట్లు తెలుస్తున్నది.

దేశంలో ద్యోతక మౌతున్న దౌర్జన్య పూరిత వాతావరణం విషయం ముఖ్యమంత్రుల దృష్టికి తెచ్చి; ముఖ్యమంత్రులు తమతమ రాష్ట్రాలలో శాంతి భద్రతల వ్యవహారంలో దృఢంగాను, పటిష్టంగాను వ్యవహరించ వలసిందిగా ప్రధాని, దేశీయాంగ మంత్రులు విజ్ఞప్తి చేశారు. కాని అజేయమయిన దేశంలో శాంతిభద్రతల పరియంలో సాధారణ ఎన్నికలు జరుగనున్న యీ తరుణంలో, శాంతిభద్రతలను తగ్గించి వేయరాదని వీరిరువురూ సలహా యిచ్చారు.

ముఖ్యమంత్రులు తమతమ రాష్ట్రాలలో వున్న పరిస్థితులను వివరించారు. శాంతి భద్రతల సంరక్షణకు తాము తీసుకున్న చర్యలు, ముందు తీసుకోదలచిన చర్యలనుగురించి ముఖ్యమంత్రులు యీ చర్చలలో వివరించినట్లు తెలుస్తున్నది.

మద్రాస్‌లో తుపాన్ నష్టం రు. 50 లక్షలు

మద్రాస్, నవంబర్ 17: ఇదివరి తుపాన్ వరదల వల్ల మద్రాస్ నగరంలో నష్టం రు. 50,30,000 వరకు వున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ శ్రీ జె. ఎ. అంబాశంకర్ అందచేశారు.

ఈనష్టాన్ని స్వయంగా గమనించి ముఖ్యమంత్రి వెంటనే మరమ్మతులు చేయించి నిరాశ్రయులకు సహాయం చేయవలసిందిగా కార్పొరేషన్‌ను కోరినట్లు గూడా ఆయన తెలియజేశారు. మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం వారు కార్పొరేషన్‌కు రు 15 లక్షలు అడ్వాన్సుగా మంజూరు చేశారు.

పాఠశాలభవనాల మరమ్మతులకు రు 2నర లక్షలు ఎలెక్ట్రిక్ స్థంబాలు వీధి దీపాల మరమ్మతులకు ఉత్తర మద్రాస్‌లో రు 14లక్షలు దక్షిణమద్రాస్‌లో 30 లక్షలు ఖర్చు అవుతుందని కమిషనర్‌ద్వారా తెలుస్తున్నది. అంటువ్యాధుల నిరోధక చర్యలకు రు 1నర లక్ష ఖర్చు చేయ దలచారు.

నవంబరు 3 నుంచి 13 వరకు కార్పొరేషన్ 3,20,000 ల ఆహారం బట్టీలున్న నిరాశ్రయులకు సప్లయి చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్రంలో ఆంధ్ర మంత్రులు, రాష్ట్రప్రభుత్వం రాజీనామా చేయాలనిప్రతిపక్షాలవాదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 17:

కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, రాష్ట్రప్రభుత్వము, శాసన సభ్యులు, అయిదవ ఉక్కు కర్మాగారం విశాఖలో నెలకొల్పడం విషయమై కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా తక్షణమే రాజీనామా చేయాలని, రాష్ట్ర శాసన సభలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు సమైక్యంగా ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రతిపక్ష సభ్యులు వాదించారు.

ఈ అవిశ్వాసతీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నేషనల్ డెమొక్రాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ టి. కె. ఆర్. శర్మ(ఎస్. ఎస్. పి.), అతివాదకమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ దౌతు లచ్చన్న ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపక్షం తరపున ప్రతిపాదించారు.

"ఈ శాసనసభకు ప్రభుత్వంపైన విశ్వాసంలేదు." అని వారు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానంపై నేడు, రేపు, రెండు రోజులు చర్చను సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనుమతించారు.

విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఉక్కు కర్మాగారం స్థాపనపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేంద్రంలోని ఆంధ్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు మూకుమ్మడిగా రాజీనామా చేయాలని అర్థించారు. అదనపు ఉక్కు కర్మాగారాన్ని విశాఖలోనే కేంద్రం నెలకొల్పాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించివున్నదనీ, ఆ తీర్మానాన్ని గౌరవించటానికి, యీ సమస్యపై కేంద్రం వైఖరికి అసమ్మతి తెలియజేయడానికి తమ రాజీనామాలను సభాపతికి సమర్పించ లేని ప్రతిపక్షాలకు చెందిన శాసన సభ్యులు నిర్ణయించ లేనీ, ఆయన అన్నారు. తాము అందరము ఎల్లుండి తమ సభ్యత్వాలకు రాజీనామా చేయనున్నట్లు శ్రీ వెంకటేశ్వర్లు ప్రకటించారు.

శ్రీ పిల్లలమర్రి యింకా యిలా అన్నారు: ఉక్కు కర్మాగారం ఉద్యమం రాష్ట్రంలో ఉధృతరూపం దాల్చినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి దానిపై నీళ్లు చల్లారు. అసలు యీ ఉద్యమంపట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? దీనిని ఎట్లాగో నీరుగార్చి వేయాలన్న దురాలోచన పరే యింతే ఉద్దేశ్యము ఉన్నట్లు కన్పించడంలేదు. తనకు, తన పార్టీకి ఉద్యమం కొనసాగితే ఏమి అపకారం జరుగుతుంది? అని ఆందోళనతో ముఖ్యమంత్రి యిల్లా ప్రవర్తించారా? ఉద్యమంలో విద్యార్థులు ప్రముఖపాత్ర వహించారు. అందుకు వారిని అభినందిస్తున్నాను.

విశాఖపట్నంలో అయిదవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలన్న రాష్ట్ర ప్రజల ప్రగాఢ వాంఛను కేంద్రప్రభుత్వం యింతవరకు మన్నించకపోతే, రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజీనామా యివ్వమని ప్రతిపక్షాలు ఎందుకు కోరుతున్నాయో తనకు దురూహ్యంగా ఉన్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం రాజీనామాచేస్తే రాష్ట్రంలో కేంద్ర పాలన ప్రవేశపెట్టవచ్చనీ ప్రతిపక్షాలు ఎన్నున్న ప్రయత్నాలను ప్రజలు ఏమాత్రం సహించబోరనీ, శ్రీ శ్రీరామమూర్తి స్పష్టం చేశారు.

ఎన్ని యిబ్బందులు వచ్చినా, క్లిష్ట సమస్యలు ఎదురైనా ప్రజాస్వామ్యవ్యవస్థకు లోపములు యిచ్చేటట్లేదని, యీ వ్యవస్థను సక్రమంగా నడిపిస్తూ, తద్వారా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కాను బ్రహ్మానందరెడ్డి పురోగమింపజేస్తూవటంలో తమకు ఎట్టి సందేహమూలేదనీ ఆయన అన్నారు.

శాంతియుతంగా కొనసాగిన ఉక్కు కర్మాగార ఉద్యమాన్ని హింసాత్మకమార్గానికి ఎవరు మళ్లించారో విచారించటానికి ఒక అధికార విచారణసంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి శ్రీ రామమూర్తి విజ్ఞప్తి చేశారు.

తాడిపత్రిలో బియ్యం కొరత

తాడిపత్రి నవంబర్, 17 ఇక్కడ నాలుగు దుకాణాలలో బియ్యం లేవు సోమవారం నుండి మార్కెట్టులో కూడా ఆహారపదార్థాలు దొరకడం లేదు. అందుచేత తమ ప్రజలు ఆందోళన చెందుతున్నారు

రాజీనామాలవల్ల సాధించేది ఏమీలేదనీ, ముఖ్యమంత్రి తమ బాధ్యతనుండి తప్పించుకొని ఉక్కు కర్మాగారం సమస్యపై వెనుకకు వెళ్లడమేనని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒలిపివేయడం కాదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒలిపివేస్తే అది ప్రజాస్వామ్యమనుగడకు తీవ్ర ఘాతమేగాని, దానివల్ల ప్రతిపక్షాలు సాధించేది ఏమిటని శాసనసభలో ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వంపై నేడు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొంటూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భట్టం శ్రీరామమూర్తి ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు.

సుహార్తో ప్రభృతుల అపహరణకు కుట్ర

సుకర్నో అనుయాయుల విఫల యత్నం: కుట్రదారు లందరి నిర్బంధం

జకార్తా, నవంబరు 17: అధ్యక్షుడు సుకర్నోకు విశ్వాసపాత్రులైన అధికారులు తిరిగి ఇండోనేషియాలో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చేసిన ప్రయత్నాన్ని లెఫ్టినెంట్ జనరల్ సుహార్తో ప్రభుత్వం భగ్నం చేసింది.

ఈ కుట్రదారుల ప్రయత్నాలను పసిగట్టిన వెంటనే పోలీసులు తక్షణం కదిలి, ఇద్దరు పెద్ద సైనికాధికారులతో సహా దాదాపు రెండు డజన్ల అధికారులను, యితరులను అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో జనరల్ సుహార్తో మాజీ సైనిక డిప్యూటీ కమాండర్ మేజర్ జనరల్ సుర్పిన్, ఉత్తర సుమత్రా మాజీ సైనికాధిపతి మేజర్ జనరల్ జామెన్‌లు వున్నారు.

పోలీసులు దెబుతున్నదానినిబట్టి యీ కుట్రదారులు జనరల్ సుహార్తోను, మరో నలుగురు ఉన్నత సైనికాధికారులను, కమ్యూనిస్టు వ్యతిరేక పక్షాల నాయకులను, ప్రజా సంస్థల నాయకులను అపహరించుకొని పోదలచినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతానికి ఇంకా కుట్రకు సంబంధించిన వివరాలను త్రొక్కిపట్టివుంచారు.

కాని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నదానిబట్టి వెల్తెకా ప్రాసిదంలో గత శుక్రవారం వారు అధ్యక్షుడు సుకర్నోకు, జనరల్ సుహార్తోకు మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగిన అనంతరం, అధికారులు యీ చర్య తీసుకోవడం జరిగింది.

కుట్రదారులు అక్టోబరు కమ్యూనిస్టు కుట్రకు ముందున్న వ్యవస్థను తిరిగి వెనక్కిల్లాలని సంకల్పించారు. ఇందుకోసం వారు 1200 మంది సైనికాధికారులను, సైనికులను సూర్యాస్తమం చేశారు. కుట్రదారులు జనరల్ సుహార్తోనూ, తాము అపహరించుకుపోదలచినవారినందరినీ చంపివేయాలని పథకం వేసుకున్నారు.

ఈ 'అపహరణ' కార్యక్రమాన్ని నడిపే బాధ్యతంతా అనుల జరిపాలని కుట్రదారులు పథకం వేశారు. శ్రీ సుహార్తోగాక యీక్రింది వారిని అపహరించుకుపోయి చంపివేయాలని కుట్రదారులు సంకల్పించారు. జనరల్ నసూషియన్, మేజర్ జనరల్ టహర్ వీరాధిపతులు హూ, బ్రిగేడియర్ జనరల్ కెమాల్ ఇదిరిన్, బ్రిగేడియర్ జనరల్ సిర్వోవిధి.

జాతీయ ఆహారమండలి ఏర్పాటు: ధాన్యసేకరణకుప్రోత్సాహపథకం

రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయాలు: ఖచ్చితంగా అమలు జరుపాలని ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 17: బియ్యం, గోధుమల విషయంలో ప్రస్తుతమున్న ఏకరాష్ట్రమండలాలను కొనసాగించాలన్న, జాతీయ ఆహార మండలిని ఏర్పాటు చేయాలని నిన్న యిక్కడ జరిగిన రాష్ట్రముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది.

జాతీయ ఆహారమండలి, ఆయారాష్ట్రాల మిగుళ్లు, తగుళ్లను లెక్కలకి తీసుకొని, జాతీయ ఆహార బఫ్ఫర్‌ను రూపొందించవలసి జాతీయ ఆహార మండలిలో ప్రధానమంత్రి, అన్నిరాష్ట్రాలముఖ్యమంత్రులు, కేంద్రమంత్రి వ్యవసాయ మంత్రిత్వశాఖల మంత్రులు వుంటారు. జాతీయ ఆహారమండలికి సహాయపడేందుకుఒకస్థాయిసంఘం వుంటుంది. ఈ సంఘంలో ప్రధానమంత్రి, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖమంత్రి, ప్రణాళికా శాఖమంత్రి మిగులు రాష్ట్రాలనుండి యిద్దరు ముఖ్యమంత్రులు, తరుగురాష్ట్రాలనుండి యిద్దరు ముఖ్యమంత్రుల వుంటారు.

ధాన్యసేకరణ విషయంలో అన్నిరాష్ట్రాలకు కనీసకార్యక్రమాన్ని రూపొందించ లని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది. వచ్చే నాలుగు సంవత్సరాలలో సీటా 100—120 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దేశంలోనే సేకరించవలసి వుంటుందని ఆహారశాఖమంత్రి శ్రీసుబ్రహ్మణ్యం సూచించారు.

ధాన్యసేకరణ విధానం పట్టుబడులు జరిగి వుండాలని ముఖ్యమంత్రుల సమావేశం అభిప్రాయపడింది. ఉత్పత్తిదారులనుండి ధాన్యం సేకరించాలన్న సూత్రమును అంగీకరించారు.

ధాన్యసేకరణ పథకమును గట్టిగా అమలు జరిపేందుకుగాను కేంద్ర ఆహారమంత్రిత్వశాఖ ఒక ధళకమును రూపొందిస్తుంది. ఈ పథకం ప్రధానము, ధాన్యసేకరణ విషయంలో నెలకొన్నపుడు బట్టి మిగులు రాష్ట్రాలకు ప్రోత్సాహకం లభిస్తారు. అశించిన మేరకు ధాన్యం సేకరించలేక పోయిన సందర్భంలో అంబ్దులు విధించేందుకు కూడా ప్రతిపాదించబడినది.

ధాన్యసేకరణ ధర, పడకందారులు పెట్టుబడి పథకమింగా, న్యాయంగా వుండేట్లు చూడాలని ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు. ధాన్యసేకరణకు, పంపిణీకి "ఆహార సంస్థ"సక్రమంగా, సమర్థవంతగా వినియోగించుకోవడం జరుగుతుందని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రుల సమావేశ ఫలితాలను పత్రికా విలేకరులకు వివరిస్తూ, దిగువతి చేసుకున్న ఆహారధాన్యాల విషయంలో కేంద్ర ప్రభుత్వము యిస్తున్న సబ్సిడీ దశలవారీగా రద్దు చేయబడుతుందని మంత్రి శ్రీసుబ్రహ్మణ్యం చెప్పారు. గోధుమలు సరఫరా చేయవలసినదిగా రష్యా అధికారులకు విజ్ఞప్తి చేయడమైనదని పత్రికా వార్తలను అయన ఖండించారు. రష్యానుండి గోధుమలు దిగుమతి చేసుకోవడానికి గల అవకాశాలను కేంద్ర ప్రభుత్వము పరిశీలిస్తుందన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడుతూ గతవేసవి ఆహార విషయంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడినప్పుడు, మిగులు ఆశాభంగపరిగిందో మన్నారు. దేశప్రజలందరు తమకు అండగా నిలచారని, తమ కష్టాలను పంచుకునేందుకు యిష్టపడుతున్నారనే భావం కష్టమ ప్రాంతాల ప్రజలకు కలిగేట్లు చేయాలని అన్నారు.

ముందు కాలంలో ధాన్యదారత ఏర్పడుతుందనే భయంకారణంగా, వున్న ధాన్యమును యిచ్చివేయడం మిగులు రాష్ట్రాలకుకూడా కష్టమనే విషయం తమకుతెలుసునని, అయితే వారా తీవ్రమయిన పరిస్థితిని తగువిధంగా ఎదుర్కొనకపోతే, భవిష్యత్తుకోసం ధాన్యం నిల్వచేసుకున్న కొన్ని రాష్ట్రాలు ఏవిధంగాను సహాయపడవని, పరిస్థితి మరింత క్లిష్టం చేస్తాయని ప్రధానమంత్రి అన్నారు. ఖచ్చితంగా అమలు జరిపే ఉద్దేశముతో అనుకూల నిర్ణయాలు చేయవలసినదిగా అమె ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాని జాతీయ సహాయనిధి మాదిరిగానే, జాతీయ కరువు సహాయనిధిని ప్రారంభించదలచామని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ప్రకటించారు. ఈనిధికి ఒక్కసారి మాత్రమేగాకుండా క్షామ ప్రాంతాల ప్రజలకు అవసరమయ్యే అన్ని వస్తువులు, సరుకులు యివ్వవచ్చునని అమె చెప్పారు.

దుర్భిక్ష ప్రాంతాలకోసం ప్రత్యేక జాతీయనిధి

ప్రధాని ఇందిరాగాంధీ వెల్లడి: ఆహార సమస్య రాజకీయాలకు అతీతమని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 16: దేశంలోని దుర్భిక్ష ప్రాంతాలలో ఎటువంటి ఆటంకాలు అవరోధాలు లేకుండా సహాయ కార్యక్రమాలు, అమలు జరుపటానికి వీలుగా 'రాజకీయసంధి జరగాలని" ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ప్రజల ఆహార సమస్య, బ్రతుకు తెరువు అనేవి రాజకీయాలకు అతీతంగా వుండాలని ప్రధాని అన్నారు.

ఆకాశవాణిలో "ముఖాముఖి" అనే శీర్షిక క్రింద నేడు ప్రసంగిస్తూ, దుర్భిక్ష ప్రాంతాల సహాయార్థం తాము త్వరలోనే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

శ్రీమతి గాంధి యింకా యిట్లా అన్నారు. త్వరలోనే నేను దుర్భిక్ష ప్రాంతాల ప్రజల సహాయార్థం నగదు రూపంలోను, వస్తు రూపంలోను విరాళాలు వసూలు చేయబోతున్నాను. చిన్నదైనా, పెద్దదైనా అని విరాళాలను కృతజ్ఞతతో స్వీకరించటం జరుగుతుంది." స్వీకరించటం జరుగుతుంది.

కొన్ని ప్రాంతాలలో లభ్యమయ్యే మిగులును ఆ ప్రాంతాల ప్రజల మిగిలిన దేశమంతటా పంచుకోవాలి. కుట్రబుద్ధికు గురై ఒక భారతీయుడు మరణించడంకంటే, ప్రతి భారతీయుడూ కొంత త్యాగం చేయాలి" అని శ్రీమతి గాంధి అన్నారు.

దేశంలోని అన్నప్రదేశాలలోను, సకలమైన వనరులను మేధాశక్తిని సమీకరించుకోవాలని ప్రధాని సూచించారు. "ప్రతి వ్యక్తి పార్టీ, ప్రైవేట్ సంస్థ, ఈ బృహత్ప్రయత్నంలో తమ తమ పాత్ర నిర్వహించాలి. ఈ సందర్భంలో మొత్తం జాతి నేటి సమస్యను ఎదుర్కొనడానికి పాటించాలి," అని ఆమె అన్నారు.

దొంగనిల్వలు, అధికలాభాలు' దుర్వినియోగం వీటిని అనుమతించటం జరగదని ప్రధాని హెచ్చరించారు.

ఆహార ధాన్యాల రవాణా కార్యక్రమంలో పాల్గొనే రేవు, రైల్వే, రోడ్ రవాణా కార్మికులు యీ ఆహార రవాణా సాగేలా జరిగి పోయేట్లు, చూడవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. పనివారికు, ఇండ్లకు యిదివరకు సమయంకాదని ప్రధాని ఉద్ఘాటించారు.

కిరసనాయిలు పొదుపునకు కొత్తరకం లాంతర్లు ఉత్పత్తి

కలకత్తా, నవంబర్ 16: ఇళ్లలో ఉపయోగానికి దేశంలో ఉత్పత్తి అవుతున్న తక్కువరకం కిరసనాయిలును వాడకంలోనికి తెచ్చినట్లయితే, కిరసనాయిలు దిగుమతులు 25 శాతం తగ్గి, దేశానికి సీలుకు దాదాపు 40 కోట్ల రూపాయల విదేశీ ద్రవ్యం కలిసిరాగల పద్ధతి ఇప్పుడు ఒకటి దృష్టి గోచరం అవుతున్నది. అయితే ఈ నాసిరకం కిరసనాయిలును వాడి సందర్భంలో అసౌకర్యం అన్నది కల్గకుండానే, ఈ లాభం ఒనకూడిరాగల పద్ధతి కన్పిస్తున్నది.

దేశంలో సహార్‌కాటేయా మామిడి గుమిలో ఉత్పత్తి అయ్యే క్రొడు ఆయిలు నుంచి ఎట్ట నాసిరకం కిరసనాయిలు మాత్రమే— లభ్యం అవుతున్నది. దానిని మేలిరకం కిరసనాయిలు క్రింద మార్చాలి అంటే, దాదాపు 40 శాతం దాకా నూనెను వృథా పోవలసి వస్తున్నది.

ఇప్పుడు దేశంలో అమ్ముకం అవుతున్న కిరసనాయిలులో 100 కి 90 వంతులు ఇళ్లదీపాలకు, పారిశ్రమలోనికి ఉపయోగించబడుతూ వున్నది. జెఫ్రోడాన్ ఇన్‌స్టిట్యూట్‌వారు ఈ సందర్భంలో కొన్ని పరిశోధనలు సాగించారు. దేశంలో ఇప్పుడు వాడకంలో వున్న లాంతర్లు ఇంకా ఇతర దీపపు సాధనాలలో మార్పులుచేస్తే, ఏమన్నా మేలు జరుగుతుందా అని చూచారు. ముఖ్యంగా నాసిరకం కిరసనాయిలు వాడేందుకు లాంతర్లు మొదలైనవానిని సమూలాలను ఎట్లా మారిస్తే, అది సరిగ్గా సరిపోతుందో పరిశోధించారు. వారి పరిశోధన సఫలమైంది.

పూర్వమే ఇటువంటి ప్రక్రియను ఒకదాన్ని వీరు సిద్ధంచేసి వున్నారు. ఆ పద్ధతి "దేవాలాంతర్లు"లో విని యోగం చేయబడింది. ఈ లాంతరులో మట్టి కిరసనాయిలుకూడా మంచి కాంతిని ఇస్తున్నది.

ఇప్పుడు దూన్ సంస్థ వారు రేబుల్ దీపాల సమూలాలలో కూడా మార్పులను కనిపెట్టారు. అదే వారి కేస్ లాంతర్ల సమూలాలలో, 'స్టోలు' మొదలైన వాని సమూలాలలో కూడా మార్పులు చేస్తున్నారు. ఇది అంతా నాసిరకం కిరసనాయిలు బాగా ఉపయోగపడి, మంచి కిరసనాయిలు లాగా పనిచేయగలందులకు జరుగుతూ వుంది.

కొత్త నవల

తెలుగు సాహిత్యచరిత్రలో
నన్నయ యుగాన్ని "నారాయణభట్టు" లోను
తిక్కన శకాన్ని "రుద్రమదేవి" లోను
ఎఱ్ఱన కాలాన్ని "మల్లారెడ్డి" లోను
శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు పరిచయంచేశారు.
ఇప్పుడు విద్యానగర వైభవాన్ని
"దూర్జటి"
అన్న కొత్త నవలలో నిరూపిస్తారు.
"ఆంధ్రపత్రిక సారస్వతానుబంధంలో" త్వరలో
ఆ నవల ధారావాహికంగా ప్రచురితంకానున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు శాఖ,
శ్రీశైలం ప్రాజెక్టు

దిగువ తెలిపిన టెన్డరు వేయబడిన మరియు టెన్డరు వేయని ఉక్కుసామగ్రులకు క్రిందనంతకము చేసినవారిచే కొటేషనులు కోరబడుచున్నవి.

1. 10 mm ప్లేట్లు 250 టన్నులు
2. 12 mm ,, 200 ,,
3. 14 mm ,, 30 ,,
4. 75x75x6mm ఆంగిల్స్ 30 ,,
5. 75x75x10mm ,, 65 ,,
6. 150x150x10mm ,, 45 ,,
7. 300x140R.S.Joists 300 ,,

సరుకుల ఎక్స్‌ప్లాకు ఆధార్సు మాత్రమే ఆలోచించబడును. ధరలు, డెలివరీచేయుస్థితి ప్లాకులు ఉండుస్థలము, డబ్బు చెల్లింపు షరతులు వగైరా స్పష్టముగా తెలుపవలెను.

ఎన్. జి. మాధవన్,
సూపరింటెండింగ ఇంజనీర్ (పి.డబ్ల్యు.డి),
మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

బిల్డింగ్ వాడుగకు

గద్దలూరు మెయిన్ బజారులో అన్ని వసతులుగల విశాలమైన హోటల్ బిల్డింగ్ అద్దెకివ్వబడును. కావలసినవారు క్రింద కనబరచిన అడ్రసుకు వ్రాసి వివరములు తెలుసికొనవచ్చును:
బి. వెంకటరెడ్డి, ఇంటెంబరు: 5-59, గద్దలూరు, (కర్నూలు జిల్లా).

శంకర్ బ్రాండ్
పోర్టులాండ్
మరియు
పోజులానా
సిమెంటు
రెడీ స్టాకు నుండి లభించును
రేయాన్ ట్రేడర్స్ (ప్రై) లి॥
61, శంభుదాస్ వీధి,
మద్రాసు — 1.
ఫోన్: 21641 & 22187.

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానైనా, నామోదు పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన పరిశ్రమలు, ముడిపదార్థాల దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా మొన్నో విషయాలు దీన్లో వివరాలు వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్డబైండ్ ప్రతిధర రూ. 15-50, తపాలా ఖర్చు రూ. 1.85 ఇతర ప్రతులు: ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50; హిందీ రూ. 14-50; గుజరాతీ, మలయాళం, తమిళం, కన్నడం రూ 13.
COTTAGE INDUSTRY (NA-41) P. B. 1262 Behind Recruiting office, Near Red Fort, Jamuna Road, Delhi-6 Telephone 262835.

పాకాల గ్రామ పంచాయతీ - టెండరు నోటీసు

చిత్తూరు జిల్లా, పాకాల గ్రామ పంచాయతీలో దిగువ కనిన పనులు నిర్వహించుటకు 21—11—66 తేది సా॥ 4 గంటలవరకు దిగువ సంతకము చేసినవారిచే సీల్డు టెండర్లు తీసికొని, అదే రోజున సా॥ 5 గంటలకు హాజరు కాదగు కంట్రాక్టుదార్లు యెదుట తెరువబడును. మిగత వివరములకు పంచాయతి పనిచేయు వేళయందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు రూ.	చెల్లించవలసిన డిపాజిట్టు రూ.
1.	కొత్తకోట రోడ్డునుండి మనివరెడ్డి వల్లెకు పోవు రోడ్డుకు గ్రావెలింగ,	1000/-	50/-
2.	కో ఆపరేటివ్ కాలనీలో సినిమా థియేటరు పడమటనున్న కల్వర్టు కిట్టుట.	1200/-	60/-
3.	బజారు వీధి—బ్రాహ్మణ వీధి మధ్య పోవు జలదారి కాలువ పక్కల మరమత్తు.	750/-	40/-
4.	ధర్మరాజుల గుడి వీధి -బ్రాహ్మణ వీధి మధ్య పోవు జలదారి కాలువ పక్కల మరమత్తు.	800/-	40/-
5.	పాలవేనివారిపల్లి పబ్లిక్ చేద బావికి ప్లాట్‌ఫారము కట్టుట.	680/-	35/-

పాకాల గ్రామ పంచాయతి 7—11—66
జి. మునిరత్నం,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వేలము నోటీసు

గుంటూరు ఫారెస్టు డివిజన్, బాపట్ల రేంజులోని యీ క్రింద పుదపరిచిన యూనిట్లు. ది. 6-12-1966 వ తేదిన మధ్యాహ్నము 3-00 గంటలకు గుంటూరు జిల్లా ఆటవీ శాఖాధికారిచేగాని, లేక ఆయన చరఫున అధికారము పొందిన మరొక పుద్యోగిచేగాని గుంటూరుజిల్లా ఫారెస్టు ఆఫీసువద్ద బహిరంగ వేలములో విక్రయింపబడును.

1. ముత్తాయి పాలెం ఆడవిలోనున్న కుంకుడు కాయలు. } గడువు 1967 వ సంవత్సరము జనవరి 1 వ తేదినుండి లేక ఎగ్రిమెంటు వ్రాసిన తేదినుండి ఏప్రియల్ 30 వ తేది వరకు.
2. ఆడవుల దీని ఆడవిలోనున్న కుంకుడు కాయలు. }
3. ప్యార్లీ జీడితోట (636 యకరములు) 1957 వ సంలో నాటినది. } గడువు 1967 వ సం॥ జనవరి 1 వ తేదినుండి లేక ఎగ్రిమెంటు వ్రాసిన తేదినుండి జనవరి 31 వ తేది వరకు.
4. కర్లపాలెం మరియు యితర జీడి తోటలు. }

షరా:— ప్యార్లీ జీడితోట.

బాపట్ల రైలు స్టేషన్‌నుండి 8 మైళ్ళ దూరములో రోడ్డు ప్రక్కన ఉన్నది. ధరావాతు చేసుకొనుటకు పదుపాయములు నున్నవి.

పాటదారులు పాటలకు ముందుగా ప్రతి యూనిట్‌నకు రు. 1,000/- ధరావత్తు కట్టి పాటలో పాల్గొనవలయును. ఇతర వివరములకు పాటదారు గుంటూరుజిల్లా ఆటవీ శాఖాధికారి లేక బాపట్ల ఫారెస్టు రేంజి ఆఫీసరును, వ్యక్తిగతముగా గాని, పోస్టు ద్వారాగాని, సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

గుంటూరు, తేది: 2—11—66.
(సం) టి. వి. రంగరాజన్,
జిల్లా ఆటవీ శాఖాధికారి, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ
కమిషనరు వారి కార్యాలయము, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం. 191/66—C 3 తేది 12-10-66

1951 మద్రాసు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టము 19, సెక్షన్ 29 (1) ప్రకారము నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు తాలూకా, దివ్వెదేవరపాడు గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం యొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారు కర్నూలుజిల్లా, కర్నూలు తాలూకా, దివ్వెదేవరపాడు గ్రామంలో సర్వే నెం. 114 లో గల యి. 7-40 సెంట్లు భూమిని 20 ఏండ్ల కాలము పాలకు రు. 750-00 ప్రకారం ఈ క్రింద తెలిపిన షెడ్యూలులో వివరముగా తెలియజేసిన భూములను కౌలుకు యిచ్చుటకు చట్టములోని సెక్షన్ 29(1) క్రింద అనుమతి కోరుచు దరఖాస్తు దాఖలు చేసియున్నారు. ఈ వ్యవహారములో ఎవరికైనను ఆసక్తి, యున్నచో తమ సలహాలను లేక ఆక్షేపణలను వ్రాతపూర్వకముగా ఈ కార్యాలయమునకు 30-11-66 లోగా దాఖలు చేయ కోరబడుచున్నారు.

పై వ్యవహార విషయముగా కమీషనరు వారిచేహిమయత్‌నగర్, హైదరాబాద్‌లోగల వారి కార్యాలయమున 30-11-1966 తేదిమధ్యాహ్నము 2 గంటలకు విచారణ జరుపబడును.

30—11—66 వ సదరు విచారణకు హాజరుకాని పక్షమున ఎక్స్‌పార్టీగ నిర్ణయము తీసుకొనబడును.

షెడ్యూలు

ఎ. చేయదలచిన వ్యవహారముయొక్క తరహా: చట్టములోని సెక్షను 29 (1) క్రింద 20 ఏండ్ల కాలమునకు యి. 7-40 సెంట్ల భూములను కౌలుకు యిచ్చుట.

బి. ఈ వ్యవహారమునకు చెందిన ఆస్తియొక్క సరియైన వివరములు అనగా సర్వే నెంబరు విస్తీర్ణము మునిసిపాలిటి హద్దులలో గాని లేక మద్రాసు సిటీ హద్దులలో గాని వున్నట్లయితే వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా.

గ్రామము పేరు	సర్వే నెం.	విస్తీర్ణము
దివ్వెదేవరపాడు	114	యి. 7-40 సెంట్లు.

యిబ్బాదారు తన స్వంత ఖర్చులతో విద్యుత్ మోటారు పంపు స్థాపించుకొని భూమిని సాగుచెచ్చి తనయొక్క కౌలుకాలము తీరిపోయిన వెంటనే నోటీసులో నిమిత్తము లేకుండా దేవాలయం అధికార్లకు మంచి స్థితిలో స్వాధీనపర్చవలెను.

(కమిషనరు ఉత్తర్వులతో)
కే. గోపాలన్,
సర్వేయర్ అసిస్టెంట్.

క్రీడారంగం:

భారత్‌పై రష్యా గెలుపు
మొదటి వాలీబాల్ టెస్ట్ పోటీలు

న్యూఢిల్లీ, నవంబర్ 16: నేడిక్కడ సాల్వన్ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన మొదటి వాలీబాల్ టెస్ట్‌సిరీస్‌లో భారత్‌ను సోవియెట్ రష్యా సరాసరి సెట్‌లలో 15-13, 15-13, 15-10 పాయింట్లతో ఓడించింది. బ్యాంకాక్‌లో జరిగే ఆసియా క్రీడోత్సవానికి ఎన్నుకొన్న టీము పైనే సోవియెట్ రష్యా గెలుపొందడం గమనార్హం.

మాస్కోలోని ఎదాదిన సెంట్రల్ స్పోర్ట్స్ క్లబ్ ఆటగాళ్ళు మాత్రమే రష్యా జట్టులో వున్నారు.

భారతజట్టులో గోపాల్, జోసెఫ్, నెట్టు వద్ద భయంకరంగా విజృంభించారు. రక్షణలో యాదవ్, అందేసి మంచి ఆటను చూపారు. రియాజ అందరికీ అభినందనలు కూలంగా బంతి అందించారు. అయితే భారత జట్టులో కనిపించిన లోపమల్లా ఒక వ్యూహంలో ఒకరి ఎత్తుగడ మరొకరు తెలుసుకొని అడకపోవడం.

రష్యనులు కనరత్తు ప్రదేశములలో పట్టిన విధానములలో వాడుకం చూపారు. తమ స్థానం తప్పక గట్టి బంతులను తెలివిగా ఎత్తకలిగారు. అయితే బంతిని లేపడంలో మనవారికున్న ప్రజ్ఞవారిలో కనిపించలేదు. మన యాదవ్, జోసెఫ్ రష్యనులకంటె బలంగా, యుక్తిగా సెర్వ్ చేశారు.

రష్యను భీకరాకారుడు సెబిర్యకోవ్ ఒక్కడు విక్కియోనోవ్ ఛాట, వ్యూహం రెండూ చూపారు.

భారత్‌లో మొత్తం ఆరు పోటీలలో పాల్గొంటారు.

కేరళతో పోటీచేసే హైదరాబాద్ జట్టు
సిర్పూర్‌లో క్రికెట్ పోటీ

హైదరాబాద్, నవంబర్ 16: నవంబర్ 24, 25, 26 తేదీలలో సిర్పూర్‌లో కేరళతో పోటీచేసే హైదరాబాద్ (రంజీ టాస్) క్రికెటు జట్టును క్రింద వారిని తాత్కాలికంగా ఎన్నుకొన్నారు:

జయసింహ (కెప్టెన్), అబ్బాస్ అలీబేగ్, సుబ్బారావు, అలీద్ అలీ, వెంకటేష్, సుధాకర్ రావ్, అలీబేగ్, మహేంద్రకుమార్, సంతోష్‌రెడ్డి, ఎం. ఎల్. అహమ్మద్, వహీద్ యార్‌ఖాన్, గోపాలజీ, ప్రభాకరరాజ, సుల్తాన్ సలీం, సుజాత్ అలీబేగ్.

హైదరాబాద్ జట్టు నవంబర్ 22 వ తేదీన హైదరాబాద్‌నుంచి బయలుదేరుతుంది.

హైదరాబాద్ బాలుర గెలుపు

హైదరాబాద్, నవంబర్ 16: దక్షిణ మండల అంతర్రాష్ట్ర పాఠశాల క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్, కేరళను 274 పరుగుల తేడాతో ఓడించి పైచేయిని తీసుకొన్నది.

నిరుటి పిటి. (గులాంమహమ్మద్ ట్రాఫీ), హైదరాబాద్ గెలుచుకొన్నది.

సంగ్రహ వార్తలు

కలకత్తాలో నవంబర్ 25 వ తేదీనుండి 28 వ తేదీవరకు ఇరాక్ ట్రాఫీకై జరిగే బొంబాయి (నిరుటి విజేతలు)—మిగిలిన భారత ప్రాంతం జట్ల పోటీలో మిగిలిన భారత ప్రాంతం జట్టుకు పటౌడీనవాబ్ నాయకత్వం వహిస్తారు.

జాతీయ, అంతర్రాష్ట్ర షటిల్ బాడ్మింటన్ పోటీలు జయపూర్‌లో డిసెంబర్ 25 వ తేదీనుంచి జనవరి ఒకటవ తేదీవరకు జరుగుతాయి.

బ్రిటిష్ స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ వారు ఒక వీడాదిలో అద్వితీయ ప్రజ్ఞ ప్రదర్శించిన ఆటగానిని "స్పోర్ట్స్‌మన్ ఆఫ్ ది ఇయర్"గా గుర్తించడం కద్దు. ఈసారి ఇంగ్లండు ఫుట్‌బాల్ జట్టునే ఆ స్థానానికి ఎన్నుకొన్నారు. ఇంగ్లండు ప్రపంచం ఫుట్‌బాల్ కప్పు గెలుచుకొనివున్న విషయం ఈ సందర్భంలో గమనార్హం.

కోవెలకుంట్ల మండల ఆటల పోటీలు

కోవెలకుంట్ల, నవంబరు 15: కర్నూలు జిల్లా సెకండరీస్కూల్స్ అథిలిటిక్ అసోసియేషన్‌కు సంబంధించి కోవెలకుంట్ల మండల ఆటల పోటీలు యీనెల 5 వ తేదీనుండి 13 వ తేదీవరకు గోనుపాడు ద్వారం వెంకట సుబ్బారెడ్డి పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. సుబ్బారాయుడు అధ్యక్షతన నిర్వహించబడినవి. కోవెలకుంట్ల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. సుబ్బారెడ్డి 5 వ తేదీన యీ ఆటల పోటీలకు ప్రారంభోత్సవము చేశారు చేశారు. ఈ మండలమునకు చెందిన 26 పాఠశాలలలో 17 పాఠశాలలు యిందులో పాల్గొన్నాయి. పాఠశాల కమిటి అధ్యక్షులు శ్రీ డి. వి. సుబ్బారెడ్డి 13 వతేది ఉదయము పోటి సందేశములకు ప్రారంభోత్సవముచేశారు.

కోవెలకుంట్ల మండల ఆటల సందేశములను గోనుపాడు హైస్కూలు అప్పగు వార్షికోత్సవమును పురస్కరించుకొని నిన్నటి దినము సాయంత్రము 5 గంటలకు జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి శ్రీ పి. రామచంద్రపిళ్లై అధ్యక్షతన ఒక సమావేశము ఏర్పాటు చేయబడింది. కోవెలకుంట్ల మండల ఆటల పోటీల కార్యదర్శియు, గోనుపాడు హైమారాలు ప్రధానోపాధ్యాయులును అయిన శ్రీ టి. సుబ్బరాయుడు ఆటల పోటీల వివేదికయు వార్షికోత్సవ నివేదికయు సమర్పించారు.

కర్నూలుజిల్లా సెకండరీ స్కూల్స్ అథిలిటిక్ అసోసియేషన్‌కు సంబంధించి కోవెలకుంట్ల మండల ఆటల పోటీలు గోనుపాడు గ్రామములో జరిగినవి. వాటి ఫలితముల వివరములు:—(గెలుపొందినవారు:

ఆటల పోటీలు :— విద్యార్థుల పీయర్సు

వాలీబాల్—పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవుకు.

కోకో:—పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవుకు.

బాడ్మింటను:—పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవుకు.

ఇంటర్క్లాస్:—కోకో— పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవుకు.

స్టిక్‌బాల్:—పరిషత్ ఉన్నత పాఠశాల, వాగలమర్రి.

బాడ్మింటన్:—పరిషత్ ఉన్నత పాఠశాల, వాగలమర్రి.

ఫిట్‌నెస్:—ఎవరు గెలువనందున పరిషత్ హైస్కూలు, గోవిందపల్లి, సంజామల మధ్య పంపకము.

విద్యార్థినులు :

పిట్‌నెస్:— పరిషత్ హైస్కూలు, గోనుపాడు.

బాడ్మింటన్— పరిషత్ హైస్కూలు, గోనుపాడు.

ఇన్డియాకాట్—పరిషత్ హైస్కూలు, ఆవుకు.

త్రో బాల్—పరిషత్ హైస్కూలు, ఆవుకు.

పోటి సందేశములు. విద్యార్థులు: పీ. యర్సు: 100 మీటర్ల పరుగు—టి. మాసూం సాహెబ్, సంజామల.

లాంగ్‌జంప్— యస్. యం. ఆనందరావు సంజామల.

హైజంప్—వై. వి. రామిరెడ్డి, ఆవుకు.

షాట్ పుట్—వి. సి. మహబూబ్, వొసం.

డిస్కస్ త్రో— యం. రామసుబ్బారెడ్డి, వొసం.

ఇంటర్సు—100 మీటర్ల పరుగు:— బి. వి. నారాయణ, వాగలమర్రి.

లాంగ్‌జంప్—బి. వక్కిరెడ్డి, గోనుపాడు.

హైజంప్—వై. సి. నారాయణరెడ్డి, వొసం.

గ్రాండ్‌బాల్ త్రో— యం. వాసేసీ సాహెబ్, గోవిందపల్లి.

పాల్గొనేటం చట్టపరిరుద్ధమనీ శిక్షకు అని శ్రీ చవాన్ విమ్మర్శగా చెప్పారు.

పార్లమెంటు భవనంవద్ద ప్రదర్శనలు జరగనివ్వబోమని చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 17: పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శనలు, పూరేగింపులు ప్రస్తుతానికి ఆపుజేయాలని ప్రభుత్వం ఉద్దేశించినట్లు నిన్న లోక్‌సభలో హోంమంత్రి చవాన్ ప్రకటించారు.

శుక్రవారం నాటికి పర్యాటు అయిన విద్యార్థుల పూరేగింపు ప్రదర్శనాలపై ఢిల్లీ అధికారులు విధించిన నిషేధాన్ని ఆయన సమర్థించారు. ఇది విద్యార్థులకే క్షేమకరమని అన్నారు.

దేశయాంగ మంత్రి పదవి స్వీకరించిన తర్వాత శ్రీ చవాన్ సభలో చేసిన తొలి ప్రకటన ఇది. ఢిల్లీ అధికారుల నిషేధపు టుత్తరువుపై వచ్చిన పి. భాస ప్రతిపాదనను పు స్కరించుకొని ఈ ప్రకటన చేయబడింది.

దేశంలో ప్రజాస్వామ్య సంస్థలు, ముఖ్యంగా పార్లమెంటు సక్రమంగా పనిచేయాలంటే వాటి గేట్లముందు దవుర్జన్యాలకూ, అశాంతికి దారితీసే యీ పూరేగింపులు ప్రదర్శనాలు మొదలైనవి జరగ నివ్వరాదన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ చవాన్ ప్రకటనను హర్షించగా ప్రతిక్షాల పక్షాల వారు పలు లక్షేపణలు చెప్పారు. క్షీరం రాత్రి జరిగిన రామమనోహర్ లోహియా ప్రభృతి పార్లమెంటరీ సభ్యుల అరెస్టుల గురించి కూడా ప్రస్తావించి ఆయన ప్రసంగానికి అడ్డు తగిలి ప్రయత్నించారు.

భారతి వారి అక్షేపణలకు సమాధానం చెప్పి మంత్రి ప్రకటన పూర్తైన తర్వాత సమాధానాలిస్తే ప్రశ్నలు వేయవచ్చు నని అన్నారు.

శ్రీ చవాన్ తమ ప్రకటనలో పార్లమెంటు భవనం వద్ద జరుగు నివారాలుచేసే ప్రదర్శనలు జరపడంవల్ల సభ్యులు సక్రమంగా వారివిధులు నిర్వర్తించుకొనే సావకాశవుండదనీ, ఇప్పటి వారికి ఆటంకం కలిగించటం పార్లమెంటు ప్రత్యేక హక్కులకు భంగం కలిగించటం క్రిందచేస్తుందని కనుక ఇది చాలా తీవ్రమైన విషయమనీ అన్నారు.

ప్రజలలో వివర్గంవారికి గానీ ఎట్టి ఇబ్బందులు వున్నప్పటికీ వాటిని పార్లమెంటులో ప్రస్తావించటానికి పార్లమెంటుకు అర్జీలు పెట్టుకోవటానికి వెబ్సులు వున్నాయి. కనుక ఎవ్వరూ ఇటువంటి ప్రదర్శనలకు దిగవలసిన పనిలేదు.

ఇప్పుడు విద్యార్థుల విషయమే తీసుకొన్నా వారు తమ ఇబ్బందులను తీర్చుకోవడానికి దవుర్జన్యానికి దిగ దివలసిన అవసరం ఎంత మాత్రం లేదు. అందుకు సంబంధించిన అధికారులతో సంప్రతింపుల ద్వారా తీర్చుకోవచ్చు. ప్రభుత్వానికీ సంబంధించినంత వరకూ వారితో సంప్రదింపులకూ చర్చలకూ ఎప్పుడు సంసిద్ధంగానే వున్నది. తమ క్షేమం చేశ క్షేమం కూడా అలోచించి ఇట్టి ఆందోళనా పద్ధతులు అవలంభించ వలసిన విద్యార్థులకు నేను విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తమను ఇట్టి ఆందోళనలకు ప్రోత్సహించేవారు తమ క్షేమాన్ని కాంక్షించేవారు పాత్రుల్ని చేస్తుందనీ, గ్రహించగలరని కాదని విద్యార్థులు గ్రహించాలని మనవి చేస్తున్నాను. ఢిల్లీలో గత సోమవారం ఏర్పాటు చెప్పిన ప్రశ్నకు సమాధానంగా మిగిలినటువంటి దవుర్జన్య సంఘటనలు మిమ్మా ఈనిషేధం విద్యార్థుల అందోళనను తగ్గిస్తుందనీ హెచ్చరిస్తున్నాను. ఉద్యమం చేస్తుందనేది అర్థరహితమని ఆయన. ఢిల్లీ అధికారులు ముందుగానే ఈనిషేధం గురించి తగు ప్రచారం చేసిందువల్ల విద్యా పోలీ తీర్చ వ్యవస్థనిగాలుపుటాయని మీదార్థులు వారిపోషకులు మేల్కొని శుభ్రవారా ప్రతిపాదన తెప్పిన కిషన్ పట్నాయక్ అన్నారు.

నికి పర్యాటు అయిన పూరేగింపు ప్రదర్శన 'అ బెదిరింపు నంగతేమో' చూస్తారు లలో పాల్గొనటం చట్టవిరుద్ధమనీ శిక్షకు అని శ్రీ చవాన్ విమ్మర్శగా చెప్పారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు, ఉ. 7. మ. 1—50, సా. 7.
ఆంగ్లంలో వార్తలు. ఉ. 8. మ. 1—30, సా. 6, రా. 9.

శనివారం, నవంబర్ 19

హైదరాబాదు-ఎ
(405.4 మీటర్లు)

ఉ. 6—00 సంబేమాతరం 6—10 (విజయవాడనుండి రిలే) 6—45 సూక్తి ముక్తావళి 6—50 వాద్య గోష్ఠి 7—15 (విజయవాడనుండి రిలే) 7—30 విలయ విద్యాసందడు: క్లాడవెల్ 7—45 మంగళ సంగీత్ 8—30 విజయవాడవలె 9—00 వాతావరణ సూచన.

మ. 11—45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ)

మ. 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 (విజయవాడనుండి రిలే) 1—40 చిత్రవిచిత్ర 2—00 వాతావరణ సూచన, మంగళ సంగీత్ 2—20 వహీదోవహీద్ 3—00 కన్నడ శ్రోతలకు 3—15 మరాఠీ శ్రోతలకు 3—30 బాలానందం.

సా. 5—30 స్థానిక ప్రకటనలు 5—35 విజయవాడవలె 6—05 ప్రాంతీయవార్తలు (ఉర్దూ) 6—25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6—30 వ్యావసాయిక విషయాలు. 7—15 ఫిల్మ్ రికార్డు విశేష లేటి, ఫిల్మ్ రికార్డు 7—45 నాటిక 8—00 ప్రసంగం (హిందీ) 8—10 పరిచయ పత్రం 8—20 ప్రసంగం (ఉర్దూ) 8—40 చిత్రమాల 9—30 (ఢిల్లీనుండి రిలే) 11—10 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
కడప
(333.3 మీటర్లు)

సా. 5—30 నుండి రా. 11—10 వరకు
శనివారములు మాత్రము
సా. 5—30 నుండి రా. 11—10 వరకు

విశాఖపట్నం
(322.5 మీటర్లు)

సా. 5—30 నుండి రా. 11—10 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6—00 ఎవలె 7—45 ప్రసార సమాప్తి.

62.50 మీటర్లు
8—00 ఎవలె 9—00 వాతావరణ సూచన.

42.20 మీటరు
మ. 11—45 విలయ విద్యాసందడు క్లాడవెల్ 12—30 ఎవలె 2—10 చిత్రవిచిత్ర 2—30 ఎవలె.

62.50 మీటర్లు
సా. 5—30 ఎవలె 7—15 ఎవలె 7—20 స్వరవల్లరి: విలయవిద్యాసందడు 8—30 ఎవలె 9—20 (ఢిల్లీనుండి రిలే) 9—30 ఎవలె 11—10 ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీటర్లు

ఉ. 6—00 సంబేమాతరం 6—10 భక్తి రంజని 6—45 సూక్తిముక్తావళి 6—50 బజారు ధరలు 6—55 విరామ సంగీతం 7—15 సంగీత శిక్షణ 7—30 పాల వెల్లి 8—30 వాద్యబృందం.

మ. 12—30 (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 తరుణభారతి 2—00 వాతావరణ సూచన.

సా. 5—30 స్థానిక ప్రకటనలు 5—35 లలిత సంగీతం 6—05 వాద్య బృందం 6—15 ప్రాంతీయ వార్తలు 6—25 ముఖ్య ప్రకటనలు 6—30 పంటఫసలు 7—15 దీక్ష 7—45 తొలి ది ముళ్ళు వాటికి 8—00 కిల్బలిక 8—40 లలిత సంగీతం 9—20 విరామ సంగీతం 9—30 (ఢిల్లీనుండి రిలే) 11—05 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ ఉ. 6—00 నుండి 11—00 వరకు మ. 11—55 నుండి రా. 12—00 వరకు 60.98 మీ. ఉ. 6—30 నుండి 9—15 వరకు 41.90 మీ. మ. 11—55 నుండి సా. 5—00 వరకు 60.98 మీ సా. 6—40 నుండి రా. 11—00 వరకు.

ఉ. 6—00 సంబేమాతరం 6—05 తుది స్పీడిలోన్ 6—30 నెటికార్యక్రమం విరణ, వాతావరణ సూచన 6—35 అరుల్ వాక్కు 6—40 బజారు ధరలు 6—45 సంగీతాభ్యాసం 7—30 సి. జయమణి జగన్నాథ్ 8—00 ఎల్. వైద్యనాథన్ ఎల్. సుబ్రహ్మణ్యం వయోలిన్ యుగళం 9—00 వెల్లిక్కి 9—15 సి. వి. కృష్ణమూర్తి 9—45 సి. జయమణి జగన్నాథ్ 10—15 సంగీతమంజరి 10—30 మధుర గీతం.

మ. 11—55 ప్రాంతీయ శ్రీయిడిగల్ 12—00 జి. పి. ఎస్. కృష్ణమూర్తి 12—30 ఎమ్. అనంత రాయన్ కృతులు: జి. కైదేవ 1—00 జి. పి. ఎస్. కృష్ణమూర్తి 1—30 వాద్య గోష్ఠి 1—45 చిత్రగానం 1—55 వాతావరణ సూచన 2—10 టి. ఎస్. శంకరన్: వేణువు 2—40 ఎస్. జయలక్ష్మి 3—10 సి. వి. కృష్ణమూర్తి 4—10 ముత్తుకుమరయల్ 5—00 టి. ఎస్. శంకరన్: వేణువు 5—30 సంగీతమంజరి 5—45 (తిరుచి నుండి రిలే) 6—00 విరామ సంగీతం 6—05 ప్రాంతీయ శ్రీయిడి గల్ 6—15 శ్రీయిడి కుంప్పుగల్ 6—20 చిత్రగానం 6—45 ఎస్. జయలక్ష్మి 7—30 (తిరుచి నుండి రిలే) 8—00 నాటిక (తమిళం) 9—15 ప్రసంగం (తమిళము) 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11—00 వాద్యగోష్ఠి 11—30 పిబూల్ 12—00 ప్రసార సమాప్తి.

మదరాసు-బి
211.3 మీటర్లు

ఉ. 6—00 ఎవలె 6—45 ఎవలె 7—15 సంగీతమంజరి 7—30 ఎవలె 11—55 ఎవలె.

సా. 6—05 ఎవలె 6—20 స్థానిక ప్రకటనలు 6—45 ఎవలె 7—15 చిత్రగానం 7—30 గీతమాలిక 8—10 విరామ సంగీతం 8—15 మెల్లిక్కి మెట్టుగల్ 8—45 విరామ సంగీతం 9—20 విరామ సంగీతం 11—05 ప్రసార సమాప్తి.

భారత దేశం జయ గలదు...

ఇదే భావం భారతీయ పారిశ్రామికులకు ప్రోత్సాహం ఇస్తోంది. ప్రతి సంవత్సరం జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన చిత్రించిన కూడాయిది. ఈ సంవత్సరాలలోనే ఇరవై లక్షల మంది వరకు ఈ ప్రదర్శనను సందర్శించి పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతిని వీక్షిస్తారు—పబ్లిక్ రంగాలలోను, సహకార రంగాలలోను, ప్రయివేటు రంగాలలోను.

AIIE

27వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్
వివరాలకై ప్రాయోజకార్యదర్శి, ఎగ్జిబిషన్ హౌస్, ఖైరతాబాద్ హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్

జై జవాన్-జై కిసాన్

స్టాల్స్‌కొరకు దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది 30—11—1966

సామర్లకోట

ది. 7-11-66 వంగీరం తేదీ సోమవారం, మధ్యాహ్నం గం. 2-15 నిమిషములకు, మా తల్లిగారైన శ్రీ చందలాడ ఖుల్లెమ్మగారు స్వర్గస్థులైనారు.

ది. 19-11-66 వంగీరం తేదీ స్థిరవారము రోజున, పెద్దకర్మ జరుపబడును గాన తెలియచేయడ మైనది.

ఇట్లు,
చందలాడ అగస్తియ్య,
యీ చిన వీర్రాజు,

మైసూరు ప్రభుత్వ అటవీశాఖ

హొన్నూరు డివిజన్, హొన్నూరు.

నోటిఫికేషన్

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా, ఈ క్రింద తెలిపిన కూర్చు కలప డిపో, హొన్నూరులోగల యీ క్రింద వివరించిన స్థానిక గట్టి కలప రకములు, పరిమాణముల కలపను, బహిరంగ వేలములో వారికి యిచ్చుటకు తేదీలలో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, హొన్నూరు వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచేగాని, యీ క్రింది షరతులకు లోబడి విక్రయింపబడును.

అమ్మకపు స్థలము	కలప లభించు స్థలము	కలప పరిమాణము మిమీటరు ఘ॥మీ॥	అమ్మకము తేది
కూర్చు టింబరు డిపో, హొన్నూరు	కూర్చు టింబరు డిపో, హొన్నూరు	రోకు RD. దుంగలు 1300 ఘ॥మీ॥ రోకు గడలు 450 నెం॥ జి. పుండ్ RD. 250 ఘ॥మీ॥ జి కోత స్లీపర్ 230 ఘ

ఐదవ ఉక్కు కర్మాగారం ఆంధ్రకు వస్తుందనే ముఖ్యమంత్రి విశ్వాసం

పెడదారి ఉద్యమాలవల్ల పలితం వుండదనిబ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

అల్లర్లు జరిగినా కూడా పోలీసులు ఎంతో నిగ్రహం ప్రదర్శించినట్లు వివరణ

హైదరాబాద్, నవంబర్ 16: విజయ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం విశాఖపట్నం తోటే వెంకోల్ల గలదన్న గట్టి నమ్మకం తనకు ఇప్పటికీ వున్నదనీ, అలా తే ఖర్చుల్ల కాకపోయినా రేపైనా యీ విషయం వెల్లడికాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రతి పక్షాలు తెచ్చిన విరామతీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ వివరించేశారు.

పరిశ్రమల స్థాపనవిషయంలో ఆంధ్ర ప్రదేశ్‌కు ఇప్పటి వరకు అన్యాయం జరుగు తూనే వచ్చిందనీ, నిధుల కేటాయింపు విషయంలోకూడా తగినంత ఎప్పుడూ జరగ లేదనీ, యీ విషయాలను శాసనసభ సమావేశాలలో అనేకసార్లు గట్టిగా వున్న ప్రతి చేయడం జరిగినదనీ కూడా ఆయన చెప్పారు.

"ఇది చాలా పెద్ద కర్మాగారం, కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి పనిచేస్తూ వుంటుంది. దాన్ని ఆంధ్రలో నెలకొల్పితే, రాష్ట్ర పరిశ్రమాభివృద్ధికి ఎంతో దోహదం చేయగలుగుతుంది. శాస్త్రజ్ఞులు, నిపుణులు, పెద్దలు అనేకులు నిశిత అనుకూలంగా వెప్పిన తర్వాత కూడా ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతోందో తెలియడంలేదు అయితే కేంద్రానికి వచ్చు చెప్పడము అవసరము. ఎలాగైనా కర్మాగారాన్ని సాధించుకోవాలి. అంతేగాని, యీ ఉద్యమం పెడదారిన పట్టేట్టుగా ప్రతి పక్షాలు ప్రయత్నంచేస్తే అది చివరికి కాకుండా పోతుంది. అందుకు బాధ్యులు వారే అవుతారని నేను మనవిచేస్తున్నాను అని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ సందర్భంలో అన్నారు.

ప్రతిపక్షాలు మాటిమాటికి విద్యార్థుల తరుపెట్టి, ఉద్రిక్త పరిస్థితులను తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. విద్యార్థులు గురించి ప్రతి పక్షాలు మాట్లాడుతున్నారు అయన పరిధిలో ఇది ఎండ విచారకరము, శోచనీయము అయిన విషయం అన్నారు.

వాయిదా తీర్మానంపై చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష సభ్యులు శ్రీయుతులు వేమూల పూడి శ్రీ కృష్ణ (సిపిఎం) (కమ్యూనిస్టు) శ్రీ తరిమెల నాగిరెడ్డి (అతిదక్ష కమ్యూనిస్టు) శ్రీ కౌతు లంకచర్ల (స్వతంత్రపార్టీ) శ్రీ చెన్నారెడ్డి విశ్వనాథం (సోషలిస్ట్ పార్టీ), శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (ఇండిపెండెంటు), ప్రభృతులు అకారణంగా శాంతియుతంగా ఆందోళనలు సాగించే వారి పై కాల్పులు జరిపి, 32 మంది ప్రాణాలను, బలిగొన్నారని యీ విషయం ముదావుకావడానికి, వాస్తవం లోపాలు కావడానికి విచారణ జరపడం అత్యవసరమని, న్యాయ విచారణసంఘాన్ని ఆందువిమిత్తం నియమించాలని గట్టిగా కోరగా, ప్రభుత్వంనుంచి మాట్లాడిన హోంశాఖ సహాయమంత్రి శ్రీ టి.వి.ఎస్. చలపతిరావు విజయవాడలో జరిగిన సంగతుల వివరిస్తూ పెద్ద ఎత్తున విధ్వంస కాండ జరుగుతూ వున్నప్పటికి, పోలీసులు ఎంతో ఓరిమితో వ్యవహరించారనీ, గత్యంతరంలేక చివరికిలత్మ రక్షణకోసం కొన్ని చోట్ల కాల్పులు జరపడం జరిగినదనీ, అవసరంగా పోలీసులు కాల్పులు జరిపారని అనడం సబబుకాదని వాదించారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి, చర్చకు తమ సమాధానాన్ని ప్రారంభిస్తూ, పోలీసుల అక్రమంగా, ప్రజలను రెచ్చగొట్టేరీతిన కాల్పులు జరిపారనే వాదనను ఖండించారు. విజారికి పోలీసులు ఎంతో సహనాన్ని ప్రదర్శించి వ్యవహరించారని, వారిని తప్పక అభినందించవలసి ఉన్నదనీ అయన అన్నారు.

ఆయన ఇలా అన్నారు: "ప్రతిపక్ష సభ్యుల ఉపన్యాసాలు వింటూవుంటే, విశాఖ ఉక్కు కర్మాగారం కావాలనే నాలుగుకోట్ల ఆంధ్రుల గాఢమైన వాంఛను, అందుకు జరుగుతున్న ఉద్యమాన్ని పెడదారినపెట్టి స్వప్రయోజనాల కోసం దానిని వినియోగించుకోవాలని చూస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఈ చర్చలో రెండు విషయాలు కనిపిస్తున్నాయి. పలువైపుల శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులు కృషి చేస్తున్నారా, ప్రజల ఆస్తిపాస్తులకు రక్షణ కల్పించే శక్తి వారికి ఉందా, లేదా అనేది ఒకవాదం. పోలీసులు అక్రమంగా, మూకుమ్మడిగా ప్రజలపైబడి వారిని చంపేస్తున్నారనేది రెండవవాదం. ఇందులో సత్యం ఏదో నిలకడగా మనం గ్రహించాలి.'

కొలది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికి, ఆంధ్రకు పరిశ్రమల విషయంలోనూ, నిధుల కేటాయింపు విషయంలోనూ అన్యాయం జరుగుతూనేవుంది. శాసనసభ సమావేశాలలో అనేకసార్లు మనం ఈ విషయాన్ని స్పష్టం చేశాము.'

'ఇది కొన్నిసందర్భాలలో పాయలలోనైనా సరిదిద్దవలసిన కర్మాగారం. వెనుకబడిన మనరాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటానికి ఈ కర్మాగారం ఎంతగానో దోహదంచేస్తుంది. రాష్ట్రజ్ఞులు, నిపుణులు, పెద్దలు అనేకులు ఇప్పినా, యింకా ఆలస్యం జరుగుతూనే ఉంది.'

'ఇక ఈ విషయంలో శ్రీ అమృతరావు ఆయన ఆరోపించారు.

'గుంటూరులో మనవారు పంద నంపత్సరాలుగావున్న పురపాలకసంఘ గ్రంథాలయాన్ని తగులబెట్టారు. ఇది చదువుకున్నవారా, విద్యార్థులా చేసేపనేనంటారా? విద్యార్థులు చేస్తారని మనుమాత్రం అనుకోలేను. ఇలా పురపాలక సంఘ భవనం విషయంలో జరిగింది.'

'పోలీసులు అనవసరంగా కాల్పులు జరిపారని అనడం మాత్రం సరి కాదు. దేశంలో ప్రజాస్వామికం, ప్రజల అస్తిపాస్తులు రక్షించబడాలి. చైనాలో పిగుతున్న రెడ్‌గార్డుల ఉద్యమం యిక్కడకూడ ప్రవేశపెట్టబడుతున్నదా అనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితి తలఎత్తకుండా ఆంధ్ర ప్రజలు చూడకోరాలని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. (తిరిగి పార్శ్వధ్వానాలు) ఈ ఉద్యమం ద్వారా ఏదైనా ఏదో సాధించాలని అనుకుంటే మోసపోయే ప్రజలులేరు. ప్రతి పక్షాల సభ్యులు న్యాయవిచారణకోసం ఎంత ఒత్తిడిచేసినా నేను అంగీకరించను. అనవసరమైతే ప్రభుత్వం జిల్లా కలెక్టర్లనుండి, పోలీసు సూపరింటెండెంట్లనుండి వివరణలు తెప్పించి, పరిశీలించి ఏమి చేయాలో అది చేస్తుంది. ఎక్కడ ఏమి జరిగినా వ్యాఖ్యాన విచారణ కోరడం ప్రతిపక్షాలకు పరిపాటి అయిపోయింది. విజేతకులు అన్ని పరిశీలిస్తేనే గాని ఏమి చేయడానికి వీలులేదు.' అని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం ముగిసిన తరువాత, అధ్యక్షస్థానంలోఉన్న సభాపతి శ్రీ బి. వి. మబ్బారెడ్డి, ప్రతిపక్షాలకోరికపై తీర్మానాన్ని వోటుకు పెట్టగా అది 102—49 వోట్ల తేడాతో వీగిపోయింది.

బ్రెజిల్‌లో ఘోరమైన రైలు ప్రమాదం: 34 మంది మృతి

రియోడిజనీరో, నవంబరు 17: ఇక్కడకు 25 కిలోమీటరులో ఒలిందా అనే రైల్వేస్టేషన్‌వద్ద సూడ్బుబండిలో ఒక కమ్యూటర్ రైలు గుద్దుకోవడం వలితంగా 34 మంది మరణించారు 100 మందికి గాయాలు తగిలాయి.

ధ్వంసం అయిపోయిన రైలు శకలాల క్రింద కూరుకుపోవున్న, మృతదేహాలను, క్షత గాత్రులను కాపాడి దళాలవారు అతి ప్రయాసతో బయటకు తీస్తున్నారు.

మరణించినవారి సంఖ్య దాదాపు 50 వరకు వుండవచ్చునని ఒక స్థానిక రేడియో ప్రకటించింది.

విన్న బ్రెజిల్‌లో సాధారణ ఎన్నికలు అసందర్భంగా దేశమంతటా శనివారం ప్రకటించి సెలవుయిచ్చారు. చనిపోయినవారిలో చాలామంది కార్మికులు. వారు తమ ప్రాంతాల నుండి పెలవుదినాన్ని రాజధానిలో గడపడానికి రయోడిజనీరోకు రైలులో వస్తున్నారు

చిత్తూరు జిల్లాలో అధిక వర్షాలు

చెరువులు నిండిన వైనం: రోడ్లకు గండ్లు

చిత్తూరు, నవంబర్16: చిత్తూరుజిలాలో అధికవర్షాలవల్ల చాలా చెరువులు నిండివని, రోడ్లకు గండ్లుపడి రాకపోకలకు యిబ్బందిగా వున్నట్లు తెలుస్తున్నది. చిత్తూరు—అరగొండ, చిత్తూరు—పరాల రోడ్లలో బస్సులు, బండ్లు నిర్ణీతస్థలాలకు వెళ్లడంలేదని తెలుస్తున్నది.

ఏడెన్‌లో రాజకీయ ఖైదీల దురవస్థ

సమితి సంఘంలో అజాద్ విమర్శ

జనరల్ సమితి, న్యూయార్క్, నవంబర్ 16 : ఏడెన్‌లో రాజకీయ ఖైదీలుగుంచి, డిటెన్యూలనుంచి వాకిళ్ళాలాలు తీసుకొనడానికి బ్రిటిష్ వంద సైన్యాలకులు క్రూర విధానాలు అనుసరించడాన్ని భారత ప్రతినిధి శ్రీ భగవత్ జా అజాద్ నిన్న రాజకీయసమితి ధర్మకర్తృత్వసంఘంలో ఖండించారు.

ఏడెన్‌లో అత్యవసర పరిస్థితిని ఎత్తివేయడానికి అగత్యాన్నికూడా ఆయన వివరించారు. ఏడెన్‌లో సమితి పరిశీలకుణ్ణుంపడానికి ఎటువంటి ఆటంకాలు కలిగించరాదన్నారు.

1968 కల్లా ఏడెన్‌నుంచి ఇతర ఆక్రమిత ప్రాంతాలనుంచి వైదొలగడానికి బ్రిటన్‌చేసిన వాగ్దానాలను శ్రీ అజాద్ హర్షించారు.

శ్రీ భూతలింగం పదవీ విరమణ

న్యూఢిల్లీ, నవంబరు 17 : కేంద్రఆర్థిక మంత్రిత్వశాఖలో ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. భూతలింగం 35 ఏళ్ల ప్రభుత్వ సర్వీసు అనంతరం నిన్న పదవీ విరమణ చేశారు.

శ్రీ భూతలింగంస్థానాన్ని శ్రీ శ్రీపతోల్ సభ్యులు శ్రీ ఎన్. జగన్నాథన్ యీ పదవికి నిన్ననే చార్జీ తీసుకున్నారు.

కేంద్రప్రభుత్వ వైఖరిపై ప్రతిపక్షాల నిశితవిమర్శ

ప్రారంభంలో వాయిదా తీర్మానంపై మిత వాద కమ్యూనిస్టు శ్రీ కృష్ణ చర్చను ప్రారంభిస్తూ, ఉక్కు కర్మాగారం విశాఖలో నెలకొల్పకుండా కేంద్రంలో జరుగుతున్న ప్రయత్నాలను దుయ్యబట్టారు. ఆంధ్రులపాంచను ఆణచివేసే తీరుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రికి ప్రధానమంత్రి ఎంతగానో సమ్మిస్తూ, హామీయిస్తూ, వ్రాసిన లేఖను ప్రజలు మరువలేదనీ, దానిని చూపి ముఖ్యమంత్రి ప్రజలను దగాచేశారనీ, ఇందుకు రాష్ట్రమంత్రివర్గం, శాసనసభ్యులూ రాజీనామాలు యివ్వాలనీకూడా ఆయనఅన్నారు. కాకినాడ సమావేశంలో చేసిన ప్రకటనలు నిలుపునే? కేంద్రమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి చెప్పినట్టే అజాద్బాలేరాలనీ, ముటూరాజకీయాలకు తావివ్వకుండ నువాలకూ చేయరాదని శ్రీ కృష్ణ అన్నారు. కేంద్రం, మోసం చేసే ప్రకటనలు ఎందుకు చేశాం?, ఈ దగాకు ఎవరు కారకులో వారు బట్టబయలు కావాలని ఆయన అన్నారు.

